సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
సోమవారం 31 మార్చి 2025 : పేజీలు 8


# సీఐల బదిలీ

## ఉత్తర్వులు జారీ చేసిన రాయలసీమ డీఐజీ ప్రవీణ్



కడప బ్యూరో - మేజర్ న్యూస్

జోన్ -4 పరిధిలోని కర్నూలు, అనంతపురం రేంజ్‌లో పని చేస్తున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ కర్నూల్ రేంజ్ డీఐజీ కె ప్రవీణ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. కడప, అన్నమయ్య, తిరుపతి, అనంతపురం, నంద్యాల, కర్నూలు జిల్లాల పరిధిలో మొత్తం 16మందికి స్థాన చలనం కలిగింది. ఇందులో తిరుపతి పీటీసీలో పనిచేస్తున్న సదాశివయ్యను కడప జిల్లాలోని ప్రొద్దుటూరు-2 టౌన్ బదిలీ చేశారు.
ఇక్కడ పనిచేస్తున్న యుగంధర్‌ను నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు బదిలీ చేశారు. (మిగతా 2లో..)



## శ్రీ విశ్వావసు నామ ఏడాదిలో..
# సుఖ సంతోషాలతో సాగాలి

### ఉగాది వేడుకలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

### కలెక్టరేట్‌లో పంచాంగ శ్రవణం..

### పఠనం చేసిన సొట్టు సాంబమూర్తి

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్

శ్రీ విశ్వవసునామ ఉగాది తెలుగు నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో సాగాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆకాంక్షించారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ లోని సభాభావన్‌లో దేవాదాయ ధర్మాదాయ, పర్యాటక శాఖల ఆధ్వర్యంలో శ్రీవిశ్వవసునామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని.. సంస్కృతాంధ్ర సాయితీ పురాణ పండిట్ విద్వాన్ సొట్టు సాంబమూర్తి వారిచే పంచాంగ పఠనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరితో పాటు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, విజిలెన్స్ ఎస్పీ శ్రీనివాసరావు లు సంప్రదాయ వస్త్రధారణతో హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. ఈ తెలుగు సంవత్సరం అందరి కుటుంబాల్లో పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలన్నారు. సంక్షేమ, (మిగతా 2లో..)

# ఇంత నిర్లక్ష్యమా..!

## అమృత్ పథకం పనులపై మళ్లీ గడువు?

- 63 శాతమే పూర్తయిన అమృత్ ఫేస్-1 పనులు
- పొంచి ఉన్న నీటిఎద్దడి పై గగ్గోలు పెడుతున్న ఎమ్మెల్యే
- అయినా అధికారుల్లో కనిపించని స్పందన
- పనుల తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలన శూన్యం
- నిధుల కొరత సాకు చూపుతూ కాలక్షేపం
- పూర్తయిన పనులను కూడా పరిశీలించని అధికారులు



కడప బ్యూరో - మేజర్ న్యూస్

వేసవి కాలం రానే వచ్చింది. కడప నగర ప్రజల తాగునీటి ఎద్దడితో అల్లాడుతున్నారు. రెండు, మూడు రోజులకొకసారి నీళ్లు ఇస్తున్నారు. ఈ వేసవిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని స్థానిక ఎమ్మెల్యే మాధవిరెడ్డి హెచ్చరిస్తున్నా నగరపాలక సంస్థ అధికారుల్లో మాత్రం చలనం కనిపించడం లేదు. అమృత్ పథకం కింద చేపట్టిన పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. పనులు ప్రారంభమై ఆరేళ్లు గడిచినా వాటిని పూర్తి చేయాలన్న యావ అధికారుల్లో లేదు. మొక్కుబడి సమీక్షలు.. గత ప్రభుత్వం పై నెపం నెట్టడంతోనే కాలం వెల్లదీస్తున్నారు. వాస్తవ పరిస్థితులను మభ్యపెడుతూ వివాదాలకు కారణమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులపై పర్యవేక్షణ లేదు. ఫలితంగా గత ఆరు నెలల కాలంలో పనులు అడుగు కూడా ముందుకు పడలేదు. మార్చి 2025కు నాటికి పూర్తి చేయాల్సిన పనులు నేటికి 63 శాతం మాత్రమే పూర్తవ్వడంతో మరోసారి గడువు పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 2025 వరకు గడువు కోరుతూ కార్పొరేషన్ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. (వార్త 2లో..)


(ఫైల్)



## ఎస్పీ ఆఫీసులో ఉగాది సంబరాలు..

శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పండుగ నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉగాది ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ (అడ్మిన్) ప్రకాష్ బాబు సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొన్నారు. సిబ్బందికి, ఉగాది పచ్చడి, మిఠాయిలు అంద చేశారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉత్సాహ భరిత వాతావరణంలో సంబరాలు నిర్వహించారు. జిల్లా ప్రజలకు, సిబ్బందికి ఎస్పీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, ఆర్ఐలు ఆనంద్, వీరేష్, శ్రీశైల రెడ్డి, శివరాముడు, ఆర్ఎస్ఐలు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రాగునీటి బోర్లను ప్రారంభించిన టిడిపి ఇంచార్జీ బీటెక్ రవి

వార్త 4పేజీలో

## వైభవంగా అల్లసాని పెద్దన్న
# విగ్రహా పునః ప్రతిష్ట

### విగ్రహా ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో అల్లసాని పెద్దన్న విగ్రహాన్ని జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి ఆవిష్కరించారు. మిగతా 4పేజీలో

# నేడే రంజాన్ పర్వదినం




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) అన్నది ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే ముఖ్యమైన పండుగ. ఇది ముస్లింలు పవిత్ర ఉపవాసాలతో గడిపే రంజాన్ నెలకు ముగింపు రోజు. ఈ మతపరమైన పండుగ ముస్లింలు ఉపవాసం ఉండడానికి వీల్లేని షవ్వల్ మాసంలో మొదటి రోజు, అంతేకాక ఏకైక రోజు కూడా. 29 లేక 30 రోజుల పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఉపవాసాలతో గడిపే రంజాన్ నెల ముగింపుగా దీన్ని జరుపుకుంటారు. దాంతో ఈద్ షవ్వల్ మాసం మిగతా 3పేజీలో

# జిల్లాలో సిఐలను బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

అన్నమయ్య జిల్లా వీఆర్‌లో ఉన్న ఎల్లమ్మరాజును కడప మహిళా పోలీస్ స్టేషన్ సీఐగా బదిలీ చేయగా, ఇక్కడ పనిచేస్తున్న కృష్ణారెడ్డిని చెన్నూరు సీఐగా బదిలీ చేశారు. అదేవిధంగా చెన్నూరు సీఐగా ఉన్న పురుషోత్తం రాజును స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా బదిలీ చేసీ ఎస్బీలో సీఐ గా ఉన్న రెడ్డప్పను సీసీఎస్ సీఐగా బదిలీ చేశారు. సీసీఎస్‌లో సీఐగా ఉన్న చాంద్‌బాషాను పులివెందుల అర్బన్ సీఐగా బదిలీ చేయగా అక్కడ పనిచేస్తున్న నరసింహులును వేంపల్లికి బదిలీ చేశారు. వేంపల్లి సీఐ సురేష్ రెడ్డిని కడప వీఆర్ కు బదిలీ చేశారు. కడప వీఆర్‌లో ఉన్న ఈశ్వర్ రెడ్డిని డీసీఆర్‌బీ సీఐగా బదిలీ చేశారు. కడప డీసీఆర్‌బీ సీఐగా ఉన్న వెంకట కుమార్ ను వీఆర్‌కు బదిలీ చేశారు. కడప వీఆర్‌లో ఉన్న కృష్ణంరాజు నాయక్ ను సీసీఎస్-1 ఇన్స్పెక్టర్ గా బదిలీ చేయగా అక్కడ ఉన్న భాస్కర్ రెడ్డిని వీఆర్‌కు బదిలీ చేశారు. ఇక కర్నూలు జిల్లా వీఆర్‌లో ఉన్న శ్రీహరిని మైదుకూరు అర్బన్ సీఐగా బదిలీ చేస్తూ డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు.

# పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష తేదీలు ప్రకటించాలి




కమలాపురం మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పోలీ స్ కానిస్టేబుల్ అభ్యర్థుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని ప్రభు త్వం వెంటనే స్పందించి కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కమలాపురంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీర నాల శివకుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 2022 నవంబర్ 28న 6100 పోలీస్ కానిస్టే బుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారని, జనవరిలో జరిగిన ప్రిలిమ్స్ పరీక్షకు 4.52 లక్షల మంది అభ్యర్థులు హజరైయ్యారు. ఇందులో 92 వేల మంది అర్హత సాధించారని, రెండేళ్ల సుదీ ర్ఘ పోరాటం తర్వాత ఫీజికల్ ఈవేంట్స్ నిర్వహించారు. ఇప్పుడు కోర్టు కేసులు క్లియర్ చేసి మె యిన్స్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడు స్తున్నా నిరుద్యోగులకు ఒరిగింది ఎమి లేదని అన్నారు. ఇప్పటికే పోలీస్ శాఖలో 20వేలు దాక పోస్టులు ఖాళీగా ఉన్నాయని మరి వాటి సంగతి ఏమిటి అని ప్రశ్నించారు. గత మూడేళ్లుగా నిరుద్యోగులు కోచింగ్ ఫీజులు, రూం అద్దెలు కట్టలేక, పుస్తకాలు కోనలేక ఇంటిని కుటుంబాన్ని వదిలేసి చదువుకుంటుటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గు చేటున్నారు. యువగళంలో లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ అది ,కారంలోకి రాగానే గోంతు ముగబోయిందిన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించాలని కోరారు.

# అమృత్ ఇంత నిర్లక్ష్యమా!

మొదటి పేజీ తరువాయి)

**కడప బ్యూరో - మేజర్ న్యూస్**

కడప నగరంలో నాలుగు లక్షల పైగా జనాభా నివసిస్తున్నారు. ప్రస్తుతం 57.10 ఎంఎల్‌డీ (మిలియన్ లీటర్ పర్ డే) డిమాండుకుగాను 50.92 ఎంఎల్‌డీ సరఫరా అవుతున్నాయి. ఇంకా 6.18 ఎంఎల్‌డీ లోటు ఉంది. నీటి సరఫరాలో ఏవైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు రెండు, మూడు రోజులకొకసారి నీళ్లవ్వడం జరుగుతోంది. అయితే వేసవిలో నీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని అమృత్ 1.0 ఫేస్-1 కింద కడప తాగునీటి సరఫరా పథకం కోసం 43.82 కోట్ల రూపాయలు మంజూరుకాగా, 25.938 కోట్లు విడుదలైంది. కాగా, రూ.26.31 కోట్ల ఖర్చుతో 63 శాతం పనులే పూర్తయ్యాయి. 2018లో మొదలైన పనులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. జీపీఆర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సంస్థ పనుల్ని చేపట్టింది. ఒప్పందం ప్రకారం రెండేళ్లలో అంటే 2020, ఫిబ్రవరిలోగా పనులు పూర్తి చేయాలి. ఆ సంస్థ పనులు పూర్తి చేయకపోవడంతో అధికారులు గడువు పెంచుతూ వచ్చారు. వాస్తవానికి ఇప్పటి వరకు పెంచిన గడువు మేరకు 2025 మార్చి నాటికి పనులను పూర్తి చేయాల్సి వుంది. కానీ పనులు ముందుకు సాగటం లేదు. తాజాగా ఐదోసారి గడువు పెంచుతూ 2025 సెప్టెంబర్ వరకు గడువు పొడిగించారు. అప్పటికైనా పనులు పూర్తి చేస్తారన్న నమ్మకం ఏ కోశానా కనిపించటం లేదు. కడప నగరపాలకపాలక సంస్థ అధికార యంత్రాంగం కూడా ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి కడప నగరంలోని ప్రతి పౌరుడికీ ప్రతిరోజూ 135 లీటర్ల మంచినీటిని సరఫరా చేయాలన్నది అమృత్ పథకం లక్ష్యం. ఇందులో భాగంగా పెన్నానది నుంచి గ్రావిటీ పంపింగ్ మెయిన్ 3.1 కిలోమీటర్ల మేర వేయాల్సి ఉంది. అయితే 60 మీటర్ల మేర ఇంకా పెండింగ్‌లో ఉంది. ఒక కిలోమీటరు మాత్రమే పైప్ లైన్ పరీక్షించినట్లు తెలుస్తోంది. 9.9 కిలో మీటర్ల గ్రావిటీ లైన్ వేయాల్సి ఉండగా, 7.70 కిలోమీటర్లు పూర్తి చేశారని అధికారులు చెబుతున్నారు. అందులో కేవలం 700 మీటర్ల లైన్ మాత్రమే పరీక్షించారు. నాలుగు కిలోమీటర్ల మెయిన్ పంపింగ్ దాదాపు పూర్తి చేశారు. అయితే ఇప్పటివరకు పరీక్షలు మాత్రం నిర్వహించలేదు. పైప్ లైన్ పరీక్షలు పూర్తి చేయకుండా పైపుల ద్వారా నీటిని సరఫరా చేయటం సాధ్యం కాదు. ఈ పని నిర్వహణలో అధికారులు, కాంట్రాక్టర్లు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు.

ఇక కడప నగరంలోని 6 ప్రాంతాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించాల్సి ఉంది. అవి ఇంతవరకు పూర్తి కాలేదు. అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. పట్టణ సమీపంలోని తిలక్‌నగర్ లో 2000 కేఎల్, చిన్నచౌకు పోలీస్ స్టేషన్ వద్ద 1000 కేఎల్ సామర్థ్యం గల రెండు ట్యాంకుల నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభమే కాలేదని తెలుస్తోంది. పాతకడప, శంకరాపురం కాలనీ, ప్రకాశ్ నగర్, ప్రభుత్వ యునాని వైద్యశాలల వద్ద నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం 90 శాతం మేర పూర్త య్యాయి. మిగిలిన పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. ఈ ట్యాంకుల నుంచి నివాస ప్రాంతాల్లోకి



పనులను పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్‌ఫోటో)

మంచినీటిని పంపింగ్ చేయడానికి 59 కిలోమీటర్ల డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ వేయాల్సి ఉండగా, 57 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. రెండు కిలోమీటర్ల మేర పనులు పెండింగ్ లో ఉన్నాయి. పూర్తయిన పైప్ లైన్‌కు సంబంధించి పరీక్షలు కూడా నిర్వహించలేదు. పెన్నా నది నుంచి వచ్చే పైప్‌లైన్ల ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకులను నింపి అక్కడ నుంచి ప్రత్యేక డిస్ట్రిబ్యూషన్ లైన్లను వేసి నగరంలోని ప్రతి ఇంటికీ మంచినీటి కనెక్షన్ ఇచ్చి నీటిని సరఫరా చేయాలన్నది పథకం లక్ష్యం. కానీ నేటికీ 63 శాతం పనులు మాత్రమే పూర్తయినట్లు తెలుస్తోంది.

**కొరబడిన అధికారుల పర్యవేక్షణ..**

2018 సంవత్సరంలో ప్రారంభమైన పనులు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయడం లేదని చెబుతున్న అధికారులు లోపం ఎక్కడుందో గుర్తించడం లేదు. క్షేత్ర స్థాయిలో పనులు ఎందుకు ముందుకు సాగటం లేదో పరిశీలించటం లేదు. కార్పొరేషన్ అధికారులు ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు సరైన సమాచారం ఇవ్వడం లేదని తెలుస్తోంది. పనులు ప్రారంభమై ఆరేళ్లు గడుస్తున్న ఎందుకు పూర్తి చేయడం లేదో అధికారులు స్పష్టం చేయడం లేదు. అమృత్ 1.0 ఫేస్-1 కింద ఈ పథకం కోసం రూ. 43.82 కోట్లు మంజూరు అయింది. కేంద్ర నిధులు కావటంతో సకాలంలోనే విడుదల అయ్యే అవకాశం. రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదలలోనే కొంత జాప్యం జరిగిందనే వాదన లేకపోలేదు. ఫలితంగానే పనులు పూర్తి కావడంలో ఆలస్యమైందని తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుత సంవత్సరం మార్చి నాటికే పూర్తి చేయాల్సిన పనులు పూర్తికాకపోవడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. కాంట్రాక్టర్‌కు పనులను పూర్తి చేయాలని చెబుతూ గడువు పెంచుకుంటూ పోతున్నారు తప్ప వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. మరోసారి నోటీసులు ఇస్తామని చెబుతున్న అధికారులు ఐదోసారి గడువు పెంచేందుకు సంకల్పించారు. ఈ ఏడాది సెప్టెంబర్ వరకు గడువు పొడిగించాలని కోరుతూ కార్పొరేషన్ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. ఆరేళ్ళ కాలంలో 63 శాతం మాత్రమే పనులు చేసిన కాంట్రాక్టర్ మరో ఆరునెలల్లో మిగిలిన 37 శాతం పనులు పూర్తి చేస్తారన్న నమ్మకం కనిపించటం లేదు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుని పనులు పూర్తయ్యేలా చొరవ చూపాల్సిన అవసరం ఉంది.

# శ్రీ విశ్వవసునామ ఉగాది.. సుఖ సంతోషాలతో సాగాలి

(మొదటి పేజీ తరువాయి)

సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పల్లెసీమలు.. పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కలకళలాడాలని అభిలశించారు. ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకమని సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు మరింత సంతృప్తస్థాయిలో అధికారులు అందజేయాలన్నారు. మరోసారి జిల్లా ప్రజలకు శ్రీ విశ్వవసునామ ఉగాది శుభాకాంక్షలు కలెక్టర్ తెలిపారు.

**పంచాంగ శ్రవణం..**

సంస్కృతాంధ్ర సాయితీ పురాణ పండిట్ విద్వాన్ సొట్టు సాంబమూర్తి .. పంచాంగ శ్రవణం చేస్తూ.. ప్రతి ఏడాది చైత్ర మాసం శుక్ల పక్షం పాడ్యమి తిథి నాడు తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు.ఈ ఏడాదిని శ్రీ విశ్వావసు నామ సంవత్సరంగా జరుపుకుంటున్నామన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అనగా విశ్వానికి సంబంధించినదన్నారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం అన్ని రంగాల వారికి శుభసూచకమని,కరవు కాటకాలు లేకుండా ప్రతి ఒక్కరూ భోగభాగ్యాలతో తులతూగుతారని, పంటలు బాగా పండేలా వాతావరణం అనుకూలిస్తుందన్నారు.జ్యోతిష్యము పంచాంగం అంటే భవిష్య శాస్త్రమని రాబోయే సంవత్సరంలో జరగబోయే కాల జ్ఞానం గురించి తెలుపుతుందన్నారు.ఈ కొత్త ఏడాదిలో అందరికీ శుభ ఫలితాలు రానున్నాయన్నారు. ప్రభుత్వాలకు అధికారులకు మధ్య సమన్వయం బాగా ఉంటుందన్నారు. భారతదేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు (ఆరు రుచులు) జీవితంలో ఎదురయ్యే వివిధ అనుభవాలకు సంకేతాలనీ. కొత్త ఏడాదిలో అడుగుపెట్టిన అందరూ మంచి,





చెడు ప్రతి అనుభవాన్ని సమానంగా స్వీకరిస్తూ ముందుకెళ్లాలనేదే ఉగాది పచ్చడి తినడం వెనక ఉన్న పరమార్థం అన్నారు.అనంతరం రాశిఫలాల గురించి చదివి వినిపించారు. ముందుగా వేద పండితులు జిల్లా కలెక్టర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పంచాంగాన్ని ఆవిష్కరించారు.

**పండితులకు ఉగాది పురస్కారాలు ప్రదానం..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది సనాతన ధర్మానికి విశేష సేవలు చేసిన వేదపండితులకు అర్చకులకు, కవులకు అందించే ఉగాది పురస్కారాలు-2025.. జిల్లాకు చెందిన నలుగురికి వరించాయి. ఈ సందర్భంగా.. ప్రొద్దుటూరుకు చెందిన శ్రీనివాసచార్యులు,పులివెందులకు చెందిన కలుబండి రామకుమార్ శర్మ, కడప కు చెందిన గోపాలకృష్ణ శర్మ, సొట్టు సాంబమూర్తి శర్మ లకు.. దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా.. ప్రభుత్వం నుండి ఒక్కొక్కరికి రూ.10 ,116 లు పారితోషికం, ప్రశంసా పత్రం, కండువాలను.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి,మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిలతో కలసి అందజేశారు.అనంతరం.. ఉత్తమ అర్చకులు ఎస్.నరసింహ బట్టార్, బి.చంద్రమౌళి శర్మ, ఎన్.శశిధర్ లకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

**అలరించిన కవి సమ్మేళనం..**

ఉగాది వేడుకల్లో ముద్ర అకాడమీ లహరి బృందం చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. అనంతరం వారిని జిల్లా కలెక్టర్ సత్కరించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మూల మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన కవి సమ్మేళనం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ,పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి, సంప్రదాయ ప్రసాదాలను సభికులందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు జిల్లా అధికారులు హాజరయ్యారు.

# లైంగిక వేధింపులకు పాల్పడిన కామాంధ ఉపాధ్యాయుడు అన్వర్‌పై ఫోక్సో యాక్ట్ కేసు నమోదు చేయాలి

### లిటిల్ ఫ్లవర్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి
### ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డి.యం. ఓబులేసు యాదవ్ డిమాండ్




**కడపఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** లిటిల్ ఫ్లవర్ స్కూల్లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై అసభ్యకరంగా ప్రవర్తించి, లైంగిక వేధింపులకు పాల్పడిన కామాంధ ఉపాధ్యాయుడు అన్వర్ పై ఫోక్సో యాక్ట్ కేసు నమోదు చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డి. యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ఉన్న శివానగర్ లో లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న బాలికను అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అన్వర్ ఎవరూ లేని సమయంలో రూమ్ లోకి రమ్మని పిలిచి అసభ్యంగా, లైంగికంగా వేధించాడన్నారు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడే ఇంతటి ఘాతుకానికి పాల్పడ్డం చాలా దారుణమని, ఆడపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన అన్వర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపాలంటే భయభ్రాంతులకు గురవుతారని, మానవ మృగంలా విద్యార్థిని పై అసభ్యంగా ప్రవర్తించిన కామాందా ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలన్నారు. ప్రయివేట్ విద్యాసంస్థలలో ఒక టీచర్ నియమ నిబంధనల ప్రకారం వారి చదువులకు సంబంధించిన అర్హతతో పాటు వారి వ్యక్తిగత జీవన అలవాట్లను, ప్రవర్తను గమించాలని అలాకాకుండా ఇష్టానుసారంగా తక్కువ జీతానికి ఎవరూ పని చేస్తారో వారి విద్యా ప్రమాణాలతో సంబంధం లేకుండా ఇంటర్, డిగ్రీ ఫెయిల్ అయిన వారిని, టీచర్ యొక్క అర్హత లేని వారిని నియమించడం కారణంగా ఈ ఘటన జరిగిందని ఆర్ఎస్ఎస్ భావిస్తుందని తెలిపారు. తక్షణమే జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ టీచర్ల విద్యా అర్హత పత్రాలపై డీఈఓ గారు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రతి పాఠశాలలో కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లు తనిఖీల నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ గారికి విజ్ఞప్తి చేశారు.

# బ్యాంకులను కలెక్షన్ ఏజెంట్లుగా చేశారు

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయజ్యోతి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రజలను లూటీ చేయడానికి బ్యాంకులను కలెక్షన్ ఏజెంట్లుగా మారుస్తోందని డిసిసి కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ జ్యోతి విమర్శించారు. మే ఒకటి నుంచి ఏటీఎంలో నుంచి నగదు ఉపసంహరణ చార్జీలు పెరగనున్న నేపథ్యంలో విజయ జ్యోతి ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజలు తమ పొదుపు ఖాతాల్లో కనీస నగదు నిల్వ ఉంచనందుకు 2018- 2024 మధ్య మోడీ ప్రభుత్వం రూ.43,500 కోట్లు వసూలు చేసిందని పేర్కొన్నారు.. బ్యాంకులు వివిధ చార్జీల పేరిట ప్రజలను లూటీ చేస్తున్నాయని ఆరోపించారు. ఎవరైనా ఖాతాదారుడు ఏడాదిలో ఎలాంటి లావాదేవీలు నిర్వహించకపోతే రూ.100 నుండి 200, బ్యాంకు స్టేట్మెంట్ జారీ ఫీజు కింద రూ.50 నుండి 100, ఎస్ఎంఎస్ అలెర్ట్ ల పేరుతో 4 నెలలకు రూ.20-25 చొప్పున, రుణాల మంజూరు సమయంలో 1 నుంచి 3 శాతం ఫీజు వసూలు చేస్తున్నాయన్నారు. ప్రజలను ఆదుకునే దిశగా బ్యాంకులను తయారు చేయాలే కానీ, ప్రజలు అప్పులు పాలు అయ్యే విధంగా తయారు చేయకూడదని విజయ జ్యోతి ప్రభుత్వాన్ని కోరారు.


# ఇఫ్తార్ విందులో పాల్గొన్న దాసరి రవిశంకర్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** హిందూ ముస్లింలు సోదర భావంతో మెలగాలని, జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. ఆదివారం వేంపల్లిలోని స్థానిక ఫాతిమా మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రవిశంకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం లో ముస్లిం సోదరులు ఎంతో నియమనిష్టలతో ఉపవాసాలు ఉండటం,దాన ధర్మాలు చేయడం జరుగుతుందని చెప్పారు ఈ మాసాన్ని పవిత్రంగా భావిస్తారని అన్నారు.కులమతా లకు అతీతంగా ఇఫ్తార్ విందు చేయడం జరుగుతుందని చెప్పా రు.మైనార్టీ సోదరులకు తాను వివిధ రకాల పండ్లను అందరికీ పంపిణీ చేసినందుకు సంతోషంగా ఉందని అన్నా రు.మ తాలు వేరైనా మనమంతా ఒక్కటే అని ఆయన హితవు పలికారు ఈ కార్యక్రమం లో ఆ పార్టీ సభ్యులు మహబూబ్ బాషా,నాగ మల్లికార్జున, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిని, ఎమ్మెల్యేని కలిసిన బత్తిన మహాలక్ష్మి

### అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక పట్ల హర్షం వెలిబుచ్చిన ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలానికి చెందిన కొత్త సంగటి పల్లి పంచాయతీ,, మర్రిమాకుల పల్లికి చెందిన బత్తిన మహాలక్ష్మి (తండ్రి బత్తిన వీరారెడ్డి తల్లి సుబ్బలక్ష్మి) ఆదివారం నాడు కమలాపురం శాసనసభ్యులు చైతన్య రెడ్డి, ఆయన తండ్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహా రెడ్డిని కలవటం జరిగింది. వివరాల్లోకి వెళితే బత్తిన మహాలక్ష్మి వేముల మండలం వేముల కస్తూర్బా గాంధీ పాఠశాలలో 9.వ, తరగతి చదువుతూ, ఆటలపై ఆసక్తి చూపుతూ లాక్రోస్ అనే ఆటపై శ్రద్ధ చూపుతూ ఇటీవల రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలలో పాల్గొని అందులో కప్పును కైవసం చేసుకుంది.. ఇక ఈ సంవత్సరం ఆగస్టు 28,, సెప్టెంబర్ రెండవ తేదీలలో జరగబోవు అంతర్జాతీయ స్థాయి లాక్రోస్ పోటీలలో దక్షిణ కొరియాలో జరగబోవు పోటీలకు ((అండర్ 17)) మన రాష్ట్రం నుండి ఆమె ఒక్కతే ఎంపిక కావటం రాష్ట్రానికి గర్వకారణంగా చెప్పుకోవచ్చు. ఈ సందర్భంలో ఆమె తన తండ్రితో నేతలిద్దరిని కలిసి ఆట పై తనకున్న అభిమానాన్ని వారితో కలిసి పంచుకోవడం విశేషం.ఈ సందర్భంగా ఆమెను అభినందిస్తూ, మన మండలానికి, నియోజకవర్గానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమెను ఆశీర్వదించి, ఆర్థికంగా అవసరం వస్తే తాము మీ వెంటే ఉంటామని ఓ భరోసా ఇచ్చారని బత్తిన మహాలక్ష్మి చెబుతూ అలాగే లాక్రోస్ ఆటకు సంబంధించి స్టేట్ సెక్రటరీ సురేంద్రనాథ్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ బి.అనిల్ కుమార్‌లకు తమ కృతజ్ఞతలు తెలుపుతూ సూర్య దిన పత్రికతో తమ సంతోషాన్ని పంచుకోవడం జరిగింది.

# నేడే రంజాన్ పర్వదినం

(మొదటి పేజీ తరువాయి)

తొలిరోజు అవుతుంది. చాంద్రమాన హిజ్రీ నెల తేదీలు స్థానికంగా చంద్రోదయంపై ఆధారపడివుండడంతో, స్థానిక మతాధిపతులు నెలవంక కనిపించడంపై ఈ పండుగను ప్రకటిస్తారు. దాంతో ఈద్-ఉల్-ఫితర్ ప్రాంతాలవారీగా వేర్వేరు రోజుల్లో జరుపుకుంటూంటారు. ఈద్-ఉల్-ఫితర్ నాడు రెండు రకాహ్‌లు అనే విభాగాలతో కూడిన ఒక ప్రత్యేకమైన సలాత్ (ఇస్లామీయ ప్రార్థన) చేస్తారు. సాధారణంగా బహిరంగ స్థలంలో కానీ, భారీ హాలులో కానీ ఈ ప్రార్థన చేస్తారు. ఈ ప్రార్థనను కేవలం సమూహంగానే (జమాత్) చేయాలి. దీనిలో సాధారణ ప్రార్థనకన్నా అదనంగా ఆరు తక్బీర్‌లు (చేతులు చెవుల వరకు ఎత్తి అల్లాహు అక్బర్ (దేవుడు గొప్పవాడు అని అర్థం) అని పలకడం) ఉంటాయి, సున్నీ ఇస్లాంలోని హనీఫీ విధానంలో మూడు తక్బీర్‌లు మొదటి రకాహ్‌కు ముందు, మిగిలిన మూడు రెండవ రకాహ్‌లోనూ ఉంటాయి. ఇతర సున్నీ విధానాల్లో సాధారణంగా 12 తక్బీర్లు ఉంటాయి, మొదట ఏడు, రెండవ రకాహ్ ప్రారంభించడానికి ముందు మరో ఐదు ఉంటాయి. ఈ ఈద్-ఉల్-ఫితర్ సలాత్ అన్నది ఫర్ద్ తప్పనిసరి, ముస్తహాబ్ గట్టిగా సూచిచదగ్గది లేక మన్‌దూబ్ చేయదగ్గది అన్న మూడు పద్ధతుల్లో ఉంటుంది. రంజాన్ చివరిరోజు వరకూ ఉపవాసాలు చేయాలనీ, ఈద్ ప్రార్థనలు నిర్వహించేలోపుగా జకాత్ అల్-ఫితర్‌గా పేర్కొనే దానధర్మాలు చేయాలని అల్లా తమను ఖురాన్ ద్వారా శాసించాడని ముస్లిములు నమ్ముతారు.

**సమయం**

సంప్రదాయికంగా ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ మాసంలోని 29వ రోజున సూర్యాస్తమయానంతరం నెలవంక మొట్టమొదట కనిపించిన సమయం నుంచి ప్రారంభమవుతుంది. ఒకవేళ రంజాన్ మాసపు 29వ తేదీన మబ్బులు అడ్డుపడడం వల్ల కానీ, చంద్రోదయ సమయంలో కూడా పశ్చిమాకాశం ఇంకా ప్రకాశవంతంగా ఉండడం వల్ల కానీ సూర్యాస్తమయం అయిన వెంటనే నెలవంక కనిపించకుంటే ఈద్-ఉల్-ఫితర్ ఆపై వచ్చేరోజున జరుపుకుంటారు.

**చరిత్రజి**

ఈద్-ఉల్-ఫితర్‌ను ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ ప్రారంభించాడు. ముస్లిములు పవిత్ర ఉపవాసాలతో గడిపే రంజాన్ మాసం ముగిశాకా షవ్వల్ నెల మొదటి రోజున ఈద్-ఉల్-ఫితర్ జరుపుకుంటారు. కొన్ని సంప్రదాయాల ప్రకారం, ఈ పండుగలు ముహమ్మద్ మక్కా నుంచి వలస వెళ్ళాకా మదీనాలో ఉండగా ప్రారంభమయ్యాయి. ముస్లిములకు ఈదుల్ ఫితర్, ఈదల్ అదా పండుగలు రెండూ అల్లాకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ గుర్తుచేసుకోవడానికి, పేదలకు సహాయం అందించడానికి సందర్భాలు.

**ఆచార వ్యవహారాలు**

ఈద్-ఉల్-ఫితర్‌ను ఒకరోజు కానీ, రెండు రోజులు కానీ, మూడు రోజుల పాటు కానీ జరుపుకుంటారు. పండుగ పూట సాధార ణంగా శుభాకాంక్షలు ఈద్ ముబారక్ అని కానీ, ఈద్ సఇద్ అని కానీ అరబిక్‌లో చెప్పుకుంటారు. పలు దేశాల్లో వారి వారి స్థానిక భాషల్లోనూ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు చెప్పుకుంటారు- ఉదాహరణకు టర్కీలో బయ్‌రమినిజ్ కుత్లుఒల్సన్ (మీ పండుగ దివ్యంగా ఉండాలి) అని శుభాకాంక్షలు చెప్పుకుంటూంటారు. ముస్లింలు తమ మధ్య ఉన్న విభేదాలు, వివాదాలు మరచిపోవడానికి, ఆ ఏడాదిలో ఏర్పడ్డ కక్షలూ కార్పణ్యాలు మరిచిపోయి ఒకరినొకరు క్షమించుకోవడానికి ఈద్-ఉల్-ఫితర్ను ఒక అవకాశంగా తీసుకోవాలని సంప్రదాయం ప్రోత్సహిస్తోంది. మతాన్ని అనుసరించే ముస్లింలు సాధారణంగా ఉదయాన్నే సూర్యోదయానికి ముందు లేచి సలాతుల్ ఫజ్ర్ (సూర్యోదయానికి ముందు ప్రార్థనలు) చేసి, కాలకృత్యాలు, స్నానం అనంతరం కొత్త బట్టలు కానీ, ఉన్నంతలో మంచి బట్టలు కానీ ధరిస్తారు, అత్తరు చల్లు కుంటారు. ఈద్ నాడు ఉపవాసం ఉండడం నిషిద్ధం (హరామ్). దీన్ని గుర్తిస్తూండేలా చిన్న తీపి పదార్థంతో (ఖర్జూర పండు శ్రేష్ఠం) బ్రేక్‌ఫాస్ట్ చేసి మరీ సలాత్ అనే ఈద్ ప్రార్థనలకు బయలుదేరాలి. ఈద్ ప్రార్థనలు చేయడానికి ముందు పేదలకు ధనసహాయం చేయడం ఈద్-ఉల్-ఫితర్ నాడు తప్పనిసరి, దీన్నే అరబిక్‌లో జకాత్-ఉల్-ఫితర్ అం టారు. సంతోషాన్ని వ్యక్తంచేయడం, సాధ్యమైనంత దానధర్మాలు చేయడం, స్థానిక మసీదులో ఫజ్ర్ ప్రార్థనలు చేయడం, సలాత్ అన్న ప్రత్యేక ప్రార్థనలకు వెళ్ళడం, ఒక బహిరంగ ప్రదేశంలో తక్బీరాత్ చదవడం, ప్రార్థనలకు వెళ్ళేప్పుడు ఏ వాహనాలూ వాడకుండా నడిచే వెళ్ళడం వంటివి ఈద్-ఉల్-ఫితర్ నాడు పాటించాల్సిన కొన్ని సాధారణమైన ఆచారాలు. బహిరంగ ప్రదేశంలో కానీ, ప్రార్థనా స్థలంలో కానీ సలాత్ చేసేప్పుడు మసీదులో వర్తించే నియమాలే వర్తిస్తాయి. అల్లాను వ్యక్తం చేసే ఖురాన్ వచనాలు, ప్రార్థనా సందేశాలు తప్ప మరేమీ పలుకకూడదు, ఈద్ సలాత్ చేయడానికి ముందు, తర్వాత ఇమామ్ ప్రసంగ సమయంలో నిశ్శబ్దంగా ఉండాలి వంటివి అవి. ఇతర ముస్లిములకు ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు పలకాలు. అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్. లాఇలాహ ఇల్లల్లాహ్ వాల్లాహు అ క్బర్, అల్లాహు అక్బర్ వాలిల్లాహిల్లహమద్ అంటూ తక్‌బీర్ మంద్రం గా జపిస్తూ ఈద్ ప్రార్థనలకు సాగాలి, ప్రార్థనా ప్రదేశంలో కూడా ఇమామ్ కార్యకలాపాలు ప్రారంభించేలోగా ఈ తక్‌బీర్ జపించాలి. (8) ప్రార్థనా ప్రదేశానికి ఇంటి నుంచి వెళ్ళడానికి ఒకదారిలోనూ, వెనుదిరిగి రావడానికి మరోదారిలోనూ నడవడం విధాయకం. పండుగ నాడు మహిళలు కూడా సలాత్ చేయడం సంప్రదాయం. సాధార ణంగా ప్రార్థనలకు ముస్లిములను పిలుస్తూ ఆధాన్, ఇఖమా వంటి పిలుపులు అందిస్తారు, అయితే ఈద్ ప్రార్థనలకు అలాంటి పిలుపు ఉండదు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి - ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మహిళలు కుట్టు శిక్షణ పూర్తి చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్, బిసి ఫైనాన్స్ కార్పోరేషన్ మరియు ఈ డబ్ల్యూ ఎస్ వారి సహకారంతో మున్సిపాలిటీ పరిధి లోని బొల్లవరం పొట్టిపాడు రోడ్డు సిఆర్సీ బిల్డింగ్ నందు ఉచిత కుట్టు శిక్షణ (టైలరింగ్) కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత కుట్టు శిక్షణ కార్యక్ర మాన్ని చేపట్టడం జరిగిందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శిక్షణ పొం దిన మహిళలు స్వయం సాధికారత సాధించాలని తెలిపారు. మహిళాభివృద్ధి తోనే కుటుంబ అభివృద్ధి ఆధారప డుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాణ్యం నాగముని రెడ్డి, యనమల రాజగోపాల్ రెడ్డి, గంగుల భాస్కర్ రెడ్డి, దాదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ధనిరెడ్డి శ్రీధర్ రెడ్డి, యత్తపు వాసు రెడ్డి, వంగటి భాస్కర్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

# భక్తి ప్రపత్తులతో ఉగాది పర్వదినం

### శివాలయం, అమ్మవారి శాలలో పంచాంగ శ్రవణం
### ఉగాది పచ్చడితో పర్వదినం నిర్వహించుకున్న ప్రొద్దుటూరు ప్రజలు





**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తెలుగు వారి నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని ఆదివారం ప్రొద్దుటూరు పట్టణ ప్రజలు భక్తి ప్రపత్తులతో నిర్వహించుచున్నారు. చిన్నా పెద్దా అంతా కలిసి నూతన వస్త్రాలు ధరించి వారి వారి ఇష్ట దేవతలను దర్శించుకున్నారు. ఇంట్లో దేవతలకు పిండి వంటలు నైవేద్యంగా సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు.

**ఉగాది పచ్చడి**

కాగా ఉగాది పర్వదినం నాడు తప్పకుండా స్వీకరించే పదార్థం ఉగాది పచ్చడి. షడ్రుచులైన తీపి, చేదు, ఉప్పు, కారం, పులుపు, వగరుల కలయికతో కూడిన ఈ ఉగాది పచ్చడి తీసుకోవడం వలన జీవితంలో కష్ట, సుఖాలను సమానంగా స్వీకరించాలని నమ్ముతారు.

**పంచాంగ శ్రవణం**

కాగా ఉగాది పర్వదినం సందర్భంగా స్థానిక మెయిన్ బజార్ లో వున్న వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం (అమ్మవారిశాల)లో ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో సాయంత్రం ప్రవచన రత్న బ్రహ్మశ్రీ మల్లాది రామనాథశర్మ చే పంచాంగ శ్రవణం, వర్ధమాన గాయనీ, గాయకులు సాకేత్, వైష్ణవీ చే భక్త సంగీత గానామృతం నిర్వహించారు. అదేవిధంగా అగస్త్యేశ్వరాలయంలో బి.వి. రామకృష్ణయ్య సిద్ధాంతిచే పంచాంగ శ్రవణం, రాత్రి 7 గంటలకు ఆల్ ఇండియా రెడియో, టి.వి. కథకులు, మృధు మధుర గాయకులు, ఆంధ్ర, ఆంధ్రే తర రాష్ట్రాలలో హరికథ గానము చేసిన కథకులు, నంది, రజిత, కీరిట, బంగారు కంకణ గ్రహీత, హరికథ రత్న డాక్టర్ యడవల్లి రమణయ్య వారిచే భక్త మయూరధ్వజం హరికథా గానం నిర్వహించారు.

**బొల్లవరంలో గ్రామోత్సవం**

పట్టణంలోని బొల్లవరం లో ఉగాది పర్వదినం సందర్భంగా గ్రామదేవత గంగమ్మ తల్లి వాహనమైన బల్లావు గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో బల్లావుకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం నుండి బొల్లవరం పుర వీధుల గుండా యువత బల్లావు ను మోస్తు ఇంటింటికి వెళ్లగా ప్రజలు పసుపు కుంకుమ సమర్పించి పూజలు నిర్వహించారు. సాయంత్రం వరకు సాగిన ఈ గ్రామోత్సవంలో చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్లొనగా బొల్లవరం ప్రజలు భాగస్వాములయ్యారు.

# గతంలో రాచమల్లుకు వరదపై వున్న అభిమానం ఏమైంది




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** గతంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిపై వున్న అభిమానం ఏమైందని టిడిపి నాయకులు ప్రశ్నించారు. ఆదివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వరదరాజులరెడ్డి వర్గీయునిగా వున్న సమయంలో ఆయన పై ఎంతో అభిమానంగా వుండే వారని, వరద సోదరుడు రాఘవ రెడ్డి కుమారుడు రవి రెడ్డి ద్వారా కార్‌లోన్ తీసికొని కొని దాని పైన వరదరాజులరెడ్డి పేరు వేసుకున్న విషయం మరిచారా అన్నారు. గోపవరం పంచాయతీ ఉప సర్పంచి అనే చిన్న పదవి కోసం వరదరాజులరెడ్డి దారుణాలకు ఒడిగడుతున్నారని రాచమల్లు వ్యాఖ్యానించారని, ఆ చిన్న పదవి విషయంలో రాచమల్లు మాట తప్పడం వలనే ఈ పరిస్థితి ఎదురైందని, బిసి మహిళకు సహాయం చేసేందుకే వరదరాజులరెడ్డి ప్రయత్నించారని, గతంలో రాచమల్లు ఎమ్మెల్యే గా వున్న సమయంలో కొత్తపల్లి పంచాయతీ వార్డు మెంబర్ పదవి కోసం అప్పట్లో వైసీపీ లో వున్న అక్కడి సర్పంచి శివచంద్రారెడ్డి కుమారుడిపై రాచమల్లు అనుచరుడిని పోటీ చేయించి కోట్ల రూపాయలు ఖర్చు చేయించి ఓడిన విషయం గుర్తు లేదా అన్నారు. రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఓటమి బాధతో జిగుప్సాకర బాష వాడుతున్నారని విమర్శించారు. రాచమల్లు గోపవరం పంచాయతీ ఉప సర్పంచి ఎన్నిక విషమలో వారి 14 మంది వార్డు మెంబర్లకు ఇస్తానని హామీ ఇచ్చి విస్మరించడం వల్ల వారు రాచమల్లు ను వ్యతిరేకించడంతోనే ఆర్ ఓ అస్వస్థతకు గురైనట్లు డ్రామా జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రిటైర్డ్ ఎస్సై శంకర్, పగిడాల దస్తగిరి, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, గాలిపోతుల సుదర్శన్, రామకృష్ణ, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మనం మన గ్రామం సేవా సమితి ఆధ్వర్యంలో పేద కుటుంబానికి సహకారం



**వల్లూరు మేజర్‌న్యూస్:** ప్రతినెల ఒక పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించేందుకు మనం మన గ్రామం సేవా సమితి ముందుకు వస్తోంది అందులో భాగంగా ఆదివారం మండల పరిధిలోని రామిరెడ్డికొట్టాలు కెబిజె నగర్‌కు చెందిన శిరోమణి నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు సహాయం చేయడం జరిగింది ప్రతి పేద కుటుంబాన్ని కడుపు నింపడమే లక్ష్యంగా ఈ సేవా సమితి సభ్యులు కృషి చేస్తున్నారు, ఇలాంటి బృహత్తర కార్యక్రమానికి సహాయం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని మనం మన గ్రామం సేవ సమితి సభ్యులు తెలిపారు, ఇలాంటి మంచి కార్యక్రమాలను ప్రతి నెల జరపడం జరుగుతుందని దానికి ఎవరైనా దాత ముందుకు వచ్చి మానవత్వంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో మనం మన గ్రామం సేవా సమితి సభ్యులు పెంచల్ రెడ్డి, మామిళ్ల చెన్నారెడ్డి, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవసునామ ఉగాది.. రైతుల పాలిట స్వర్గధామం కావాలి

### రీజినల్ విజిలెన్స్ ఏఎస్పీ శ్రీనివాసరావు



కడప క్రైమ్ – మేజర్‌న్యూస్ : శ్రీ విశ్వవసునామ ఉగాది తెలుగు నూతన సంవత్సరం రైతులకు రాష్ట్ర ప్రజలకు స్వర్గధామంలా నిలువాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కడప రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఏ ఎస్ పి, జి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం కడప కలెక్టరేట్ లోని సభాభావన్ లో నిర్వహించిన పంచాంగ పఠనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజిలెన్స్ ఏ ఎస్ పి శ్రీనివాసరావు సంప్రదాయ పంచ కట్టు వస్త్రధారణతో హాజరయ్యారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పల్లెసీమలు పశు సంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సమృద్ధిగా వర్ధిల్లాలని ఏ ఎస్పి ఈ సందర్భంగా ఆకాంక్షించారు, ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకమని అన్నారు,సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి రుచులు మనకు తెలియ చేస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు కష్టాలు తొలగి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖంగా ఉండాలని తెలిపారు.

## త్రాగునీటి బోర్లను ప్రారంభించిన టిడిపి ఇంచార్జీ బీటెక్ రవి




**వేంపల్లి మేజర్‌న్యూస్ :** వేంపల్లి పట్టణంలో ఇటీవల నూతనంగా వేసిన బోర్లను ఆదివారం బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులుగా పరిపాలించిన ప్రజలకు త్రాగునీటి సమస్య రావడం దురదృష్టకరమన్నారు. వేంపల్లి పట్టణంలో యుద్ధ ప్రాతిపదికన త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో రోడ్లు బిల్లులు ఇవ్వక అధ్వాన పరిస్థితుల్లో వదిలేశారనీ ఆగిపోయిన రోడ్డు పనులన్నీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి చెప్పారన్నారు. జలజీవన్ పథకంలో భాగంగా ఏప్రిల్ 15వ తారీఖున నియోజకవర్గంలోని చక్రాయపేట మండలంకు మినహా మిగిలిన మండలాల ప్రజలకు త్రాగునీటిని అందిస్తాన్నామన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి ప్రజలకు ఏవైతే అవసరమొ వాటిని పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వివేక హత్య కేసును తేల్చేందుకు సిద్ధంగా ఉందని వివేక హత్య కేసులో ఉన్న వారిని రెండుమూడేళ్లలో తేల్చి వారికి శిక్ష పడేలా చూస్తామని అన్నారు. సునీల్ యాదవ్ నిన్న ఇచ్చిన స్టేట్మెంట్ లో కూడా వాస్తవం ఉందనీ ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గతంలో వివేకా హత్య కేసులో సంబంధాలు ఉంటే రాజీనామా చేస్తానని చెప్పారనీ రాజీనామా చేయడానికి శివప్రసాద్ రెడ్డికి ఎమ్మెల్యే పదవి లేదనీ ఎద్దేవా చేశారు. ఇన్చార్జి పదవికి ఏమైనా రాజీనామా చేస్తారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా అల్లసాని పెద్దన్న విగ్రహా పునః ప్రతిష్ట

మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎర్రగుంట్ల నగర పంచాయతీకి కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. గతంలో కంటే ఇక్కడ అభివృద్ధి పనులు ఎమ్మెల్యే అయిన నేను గాని, మా భూపేష్ రెడ్డి ద్వారా గాని ముమ్మరంగా సాగుతున్నాయి, ముఖ్యమంత్రి చంద్రబాబు పీ ఫోర్ అమలు చేయాలని అనుకుంటున్నారు, ఇందులో సాయం పొందితే బంగారు కుటుంబం, సాయం చేస్తే మార్గదర్శి అని అక్కడ ఉన్న ప్రజలతో చెప్పారు, ఇందులో మీరు బంగారు కుటుంబం అవుతారో, సాయం చేసి మార్గదర్శి అవుతారో ఆలోచన చేయండి అని ఆయన తెలిపారు. అక్కడ ఉన్న ప్రజలు ఎమ్మెల్యే మాటలకు స్పందించి బంగారు కుటుంబం అవుతాము అంటే ఆయన వెంటనే కూటమి నేతలు మార్గదర్శిలా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి మరియు ఎర్రగుంట్ల కూటమి ఇన్చార్జి మధుసూదన్ రెడ్డిలతో ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ శేషపణి తో పాటు వందలాది మంది కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకాలమ్మకు వెండి ముఖ కవచాలు వితరణ



**పులివెందుల మేజర్‌న్యూస్:** ఉగాది పండుగను పురస్కరించుకొని స్థానిక అంకాలమ్మ ఆలయంలో అంకాలమ్మతల్లి ద్వారాలలో ఉన్న అమ్మవార్లకు మూడు కిలోల వెండి కవచాలను బహుకరించారు. ఆలయ చైర్మెన్ నాగేంద్రప్రసాద్, ఈఓ కెవి రమణలకు ఆదివారం అందజేశారు. పల్లెట్ వెంకట అశోక్కుమార్రెడ్డి కుటుంబ సభ్యులు, మిట్ట మల్లికార్జునశెట్టి కుటుంబ సభ్యులు మిట్టకరుణాకర్, మిట్టమంజునాథ్, గండి దేవస్థాన ఏఈ నిఖిల్ కుటుంబ సభ్యులు సంయుక్తంగా కలసి అమ్మవారికి వెండి కవచాలను చేయించాలని తలచి ఉగాది పండుగరోజున అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సురేష్ వారిని మంగళవాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ అమ్మవారి వెండి కవచాలను పట్టుకొని ప్రదక్షణలు నిర్వహించారు. అనంతరం అమ్మవార్లకు అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందు కె.చలివేంద్రం

### కమలాపురం శాసనసభ్యుడు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి



**కమలాపురం మేజర్‌న్యూస్:** నగర పంచాయతీ కమీషనర్ పగడాల జగన్నాథం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలను ఏర్పాటు చేసే మంచిదన్నారు. చలివేంద్ర ఏర్పాటు చేయడం వలన ఆటో పాదచారులకు అందరికీ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ఎండలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు ఎక్కడ ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప బయటికి రావద్దని ఎవరైనా వడదెబ్బ తగిలిన వారు ఉంటే వెంటనే ఆసుపత్రి తరలించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రజలకె కాకుండా అటవీ ప్రాంతాలలో గ్రామానికి వెలపల నీటి సౌకర్యం కల్పిస్తే మూగజీవాలకు దాహార్తిని తీర్చేందుకు ఉపయోగ పడతాయన్నారు ఈ కార్యక్రమంలో సాయి నరసింహారెడ్డి నగర పంచాయతీ కమిషనర్ జగన్నాథం వాసుదేవ రెడ్డి ఖాదర్బాషా రాఘవరెడ్డి దివాకర్ రెడ్డి కంకర సుబ్బారెడ్డి మస్తానయ్య మేరీ నగర పంచాయతీ సిబ్బంది టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com





# పంచుకుంటేనే పండుగ

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ ఇస్లాం మతాన్ని అనుసరించే ముస్లింలు జరుపుకునే ప్రధాన పండుగల్లో రంజాన్ (ఈదుల్ ఫిత్ర్?)కు అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఈ పండుగను 'రమదాన్', 'ఈద్ ఉల్ ఫిత్ర' అని కూడా అంటారు. రంజాన్ అనేది ఒక మాసం పేరు. ముస్లింలు ఈ మాసాన్ని ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. నేటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న సందర్భంగా రంజాన్ పండుగ ప్రాముఖ్యత తెలుసుకుందాం.

ఇస్లామిక్ మతస్థులు చాంద్రమాన క్యాలెండర్‌ను అనుసరిస్తారు. దీని ప్రకారం రంజాన్ తొమ్మిదో నెల. అది కూడా నెలవంక దర్శనం తర్వాతే ప్రారంభమవుతుంది. ఈ నెలలో ప్రతిరోజూ సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉంటారు. దీన్ని 'రోజా' అని పిలుస్తారు. ఆహారం, పానీయం అన్నింటికీ దూరంగా ఉంటారు. ఇక ఈ ఉపవాస దీక్షను మూడు అస్రాలుగా విభజించారు. తొలి పది రోజుల ఉపవాస కాలాన్ని రహ్మాత్ అని, రెండోసారి వచ్చే 10 రోజుల కాలాన్ని బర్కత్ అని, చివరి 10 రోజుల్లో వచ్చే ఉపవాస కాలాన్ని మగ్ఫిరత్ అని అంటారు. ఖర్జూరాలను తిని ఉపవాసాలను విరమించుకుంటారు. మహమ్మద్ ప్రవక్త తన ఉపవాసం విరమించడానికి ఖర్జూరాలనే తినేవారని చెప్పుకుంటారు. ఈ పవిత్ర ఉపవాసాలు ముగింపు రోజే 'రంజాన్? పండుగ'ను జరుపుకుంటారు. అది కూడా నెలవంక దర్శనం తర్వాతే ముగిస్తారు.

ముస్లింల మత గ్రంథమైన 'ఖురాన్' ఈ మాసంలోనే ఆవిర్భవించిందని చెప్పుకుంటారు. అందుకే రంజాన్ మాసాన్ని ముస్లింలు అత్యంత పవిత్ర మాసంగా భావిస్తారు. సమస్త మానవాళికి మార్గనిర్దేశంగా ఖురాన్ గ్రంథాన్ని అందించినందుకు కృతజ్ఞతతో ముస్లింలు నెలరోజులు విధిగా ఉపవాసాలు ఆచరిస్తారు. దానధర్మాలు చేస్తారు. స్వీయ నియంత్రణ, క్రమశిక్షణ అలవడేందుకు ఈ ఉపవాస దీక్షలు చేపడుతారు. ఇస్లాంలో ఉపవాసాలు రెండవ శకంలో ప్రారంభమైనట్టు తెలుస్తోంది. రంజాన్ పండుగ ఆయా దేశాల్లో కనిపించే నెలవంక దర్శనంపై ఆధారపడి ఉంటుంది. ఈ నెలలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని, నరకపు ద్వారాలు మూసి ఉంటాయని ముస్లింలు నమ్ముతారు.



# ఆనందోత్సవాలతో ఉగాది

పులివెందుల మేజర్ న్యూస్ ఆయా గ్రామాల్లో పట్టణాలలో ప్రజలు ఉగాది పర్వదినాన్ని ఆదివారం ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకొన్నారు. ఉగాది సందర్భంగా ప్రతి ఇంట రంగుల ముగ్గులు, తోరణాలు పచ్చని వాతావరణం నూతన వస్త్రాలు ధరించి ఆనందోత్సవాల మధ్య తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను అత్యంత సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకుంటారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి ఇంటిలో పిల్లలు సాంప్రదాయ దుస్తులు ధరించి సాంప్రదాయం వెల్లి విరిసేలా విశ్వ వస నామ సంవత్సర ఉగాది పండుగను కుటుంబ సభ్యులతో కలిసి తెలుగుతనం ఉట్టిపడేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకుంటూ ప్రతి ఇంటిలో ఈ కొత్త సంవత్సరం సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రతి ఒక్కరికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు

# పండుగలు సనాతన సంస్కృతికి ప్రతీకలు

వేంపల్లె మేజర్ న్యూస్ : భరతీయ సనాతన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయని భాజపా, జనసేన నాయకులు పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లిలో అర్మీచాయ్ వాలాలో ఉగాది పచ్చడి పంపిణీ చేసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది కొత్త సంవత్సరంలో వర్షాలు విరివిగా పడి పాడి పంట లకు కొరత లేకుండా రైతులు, ప్రజలు సుబిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కేంద్రంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి పరుగులు పెట్టించేలా సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. స్వామి వివేకానందుడు చెప్పినట్టు సాంకేతిక పరిజ్ఞానం పెరిగేకొద్దీ సనాతన దర్మం విశ్వావ్యాప్తం అవుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్, జనసేన అసెంబ్లీ ఇంచార్జి డాక్టర్ హరీష్, దొంతు సుమన్ కుమార్, ఈశ్వర్ రెడ్డి, మునగల చంద్ర, ప్రసాద్ వేంకటేష్, నాగేంద్ర, శోక్కం మల్లికార్జున, శ్యామ్ సురేష్ ప్రసాద్ ముంటి మడుగు సురేష్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా మారేళ్ళమ్మ తల్లి గ్రామోత్సవం



చక్రాయపేట మేజర్ న్యూస్: మండల పరిధిలోని మారెళ్ళ మడక గ్రామంలో వెలసిన మారేళ్ళమ్మ తల్లి ఉగాది సందర్భంగా ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకోవడం కోసం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు, పంచామృ తాలు అందజేశారు. అంతకుముందు అమ్మ వారికి ప్రత్యేక హెూమాలు అభిషేకాలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. సాయంత్రం మారేళ్ళమ్మ తల్లి ఉత్సవ విగ్రహంను మారెళ్ళ మడక బీసీ కాలనీ, కొండవాళ్లపల్లి మీదుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు

# పాస్టర్ ప్రవీణ్ మృతి పై సమగ్ర విచారణ జరపాలి

## దళిత సంఘాల నాయకులు




పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని పోరుమామిళ్ల దళిత సంఘాల నాయకులు కోరారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. పాస్టర్ ప్రవీణ్ ను కొందరు మతోన్మాదులు హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఆయన మృతిపై సమగ్ర విచారణ జరిపి ఆయన కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. లేకపోతే సమాజం మొత్తం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొజ్జా పుల్లయ్య, ముత్యాల ప్రసాద్ రావు, శోభన్ కుమార్, బండి ఓబులేసు, వీరయ్య, దాసరి పల్లె రమేష్, భైరవ ప్రసాద్, రామ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో గోపూజ, ఉట్టి కొట్టే కార్యక్రమం



చెన్నూరు మేజర్ న్యూస్ : చెన్నూరులో యూత్ లాఫింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం గోపూజ నిర్వహించినట్లు చెన్నూరు యూత్ లాఫింగ్ ఫెడరేషన్ కమిటీ సభ్యుడు అద్దంకి విశ్వనాథ్ తెలియజేశారు. ఉగాది పండుగలో భాగంగా యువకులకు ఉట్టి కొట్టె పోటీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలో యువకులు ఉత్సాహంగా అధిక సంఖ్యలో పాల్గొన్ని వసంతం (రంగులు) చల్లుకున్నట్లు తెలిపారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో గెలుపొందిన వారికీ బహుమతి అందించినట్లు తెలిపారు. చంద్ర మోహన్ రెడ్డి, సునీల్, లచ్చి, నాగార్జున, భరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో పారిశుధ్యం నీటి సమస్య లేకుండా చూస్తాం

### ఎంపీడీవో మహబూబ్ బీ



కలసపాడు మేజర్ న్యూస్ మండలంలోని 13 గ్రామపంచాయతీలో నీటి సమస్య పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెడతామని ఎంపీడీవో మహబూబ్‌బీ తెలిపారు. ఈవోఁఎ ఆర్డితో కలసి పారిశుధ్యం పై మరియు త్రాగునీటిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో ఇంటింటి కొళాయిల వద్ద మోటార్ల వద్ద ట్యాంకుల చుట్టుపక్కల పరిధిలోని మురికి మరియు లీకేజీలు ఉన్నఎడల నాకు గాని పంచాయతి సెక్రటరీ గాని తెలియజేయాలని అన్నారు. వెంటనే సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఈఓ పిఆర్‌డి మురళీమోహన్ పాల్గొన్నారు.



## తెలుగు క్యాలెండరును ఆవిష్కరించిన తులసి రెడ్డి

వేంపల్లె, మేజర్ న్యూస్: త్రైత సిద్ధాంతం వారి విశ్వావసు నామ సంవత్సర తెలుగు క్యాలెండరు ను ఆదివారం ఉగాది నాడు వేంపల్లి లో రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఉగాది తెలుగు వారి తొలి పండుగ అని, ఈరోజు తెలుగు క్యాలెండరు ను ఆవిష్కరించిడం సందర్భోచితంగా వుందన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత విశ్వాసులు శ్రీయుతులు వరుణ్ కుమార్, హరిశివ, వెంకటయ్య, శ్రీనివాసులు, వెంకట్రాముడు, గురు మూర్తి, రామాంజనేయులు పాల్గొన్నారు.



## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యోగుల, పెన్షనర్ల విభాగ పులివెందుల తాలుకా అధ్యక్షులుగా బండి వీరారెడ్డి

వేంపల్లె, మేజర్ న్యూస్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యోగుల మరియు పెన్షనర్ల విభాగ పులివెందుల తాలుకా అధ్యక్షులుగా వేంపల్లెకు చెందిన బండి వీరారెడ్డిని నియమిస్తూ వైఎస్సార్సీపీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బండి వీరారెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలపై కృషి చేస్తానని తెలిపారు. అలాగే వైఎస్సార్సీపీకి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# సత్వరమే డ్రైనేజ్ సమస్యల పరిష్కారం

### బ్రాహ్మణపల్లి కౌన్సిలర్ మౌళి మహేశ్వర్‌రెడ్డి

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో 32వ వార్డులో నెలకొన్న డ్రైనేజ్ సమస్యలను కౌన్సిలర్ మూలిమహేశ్వర్‌రెడ్డి పురపాలక కమిషన్ దృష్టికి తీసుకువెళ్ళగా తక్షణమే స్పందించి సత్వరమే పరిష్కార మార్గం చూపే విధంగా చర్యలు చేపట్టడం మంచిదన్నారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది పండుగ రోజు అయినా మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీ సమస్యలు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి సమస్య సాలు చేయడం పట్ల గ్రామస్తులు మహేశ్వర్ రెడ్డి మున్సిపల్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ఇదేవిధంగా వార్డుల లో ఏ సమస్య తలెత్తిన సత్వరమే పరిష్కార మార్గం చూపే విధంగా చేస్తే ప్రజల మన్ననలు పొందుతారని తెలుపుతూ, ఉగాది శుభాకాం క్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం: సీఐ





చెన్నూరు మేజర్ న్యూస్ : వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని చెన్నూరు సీఐ పురుషోత్తం రాజు అన్నారు. ఆదివారం ఉగాదిని పురస్కరించుకొని మండల పరిధిలోని ఇర్కాన్ సర్కిల్ లో వినాయక లారీ ట్రాన్స్పోర్ట్ యజమాని గండికోట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చలివెంద్రాన్ని ఏర్పాటు చేయగా చిన్నారులతో కలిసి సీఐ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వినాయక లారీ ట్రాన్స్పూర్ యజమాని సీఐ పురుషోత్తం రాజును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన వినాయక లారీ ట్రాన్స్పోర్ట్ యజమానిని అభినందించినట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఐ సూచించారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ప్రెషర్ కుక్కర్లు వితరణ

పోరుమామిళ్ల మేజర్ న్యూస్. పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్ పర్సన్ చిత్త విజయ ప్రతాప్ రెడ్డి, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, రంగ సముద్రం ఎంపీటీసీ ముంతాజ్ భర్త మహబూబ్ పీరా సహకారంతో ఐదు లీటర్ల ప్రెషర్ కుక్కర్ల ను ఉచితంగా అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహబూబ్ పీరా ప్రతి రంజాన్ మాసంలో పారిశుధ్య కార్మికులకు ఏదో ఒక బహుమతిని అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం పారిశుద్ధ్య కార్మికులకు ప్రెషర్ కుక్కర్లను అందజేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వారిని అభినందించడం జరిగింది. ప్రజలందరికీ ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు చిత్తగిరి ప్రణీత్ రెడ్డి, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైయస్ ఎంపీపీ రాజశేఖర్, చాపాటి నారాయణరెడ్డి, రుద్రవరం ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, షారుక్, హరి, సుబ్బయ్య, జెల్లీ చంద్రాయుడు, బాలుడు తదితరులు పాల్గొన్నారు.



# పేద ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణానికి చెందిన వైకాపా నాయకుడు కడియాల లక్ష్మీనారాయణ ఏర్పాటు చేసిన నిత్యవసర సరుకులను 30 మంది పేద ముస్లిం కుటుంబాలకు బీసీ రాష్ట్ర నూర్భాష సంఘ అధ్యక్షుడు రసూల్, పద్మనాభ రెడ్డి, కొంగనపల్లె రవి లు నగరగుట్టలోపంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించుకుని వేదం ముస్లిం ప్రజల కోసం కడియాల లక్ష్మీనారాయణ ఈ సేవా కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. లక్ష్మీనారాయణ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలోని టిడ్కో ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఆది

యర్రగుంట్ల మేజర్ న్యూస్ యర్రగుంట్ల మున్సిపల్ పరిధిలోని టిడ్కో ఇళ్లను జమ్మల మడుగు నియోజకవర్గం శాసనసభ్యులు ఆదినారాయణరెడ్డి జమ్మలమడుగు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీకి ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి పరిశీలించారు. వెంటనే అధికారులతో మాట్లాడి టిడ్కో ఇళ్ల మరమ్మతులు తొందరగా పూర్తి చేయాలని, టిడ్కో కాలనీలో సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే విధంగా వాటిని సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతి పై శాంతి ర్యాలీ




కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం నియోజకవర్గ పాస్టర్స్ మరియు క్రైస్తవ ఇక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్య క్రమం దైవజనుడు పగడాల ప్రవీణ్ అనుమానస్పదన మృతిని బట్టి హత్య చేసిన వారు ఎవరో గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానిక మూడు రోడ్ల కూడలిలో క్యాండిల్స్ తో నిరసన తెలిపిన క్రైస్తవ సంఘ పాస్టర్లు సంఘ సభ్యులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ప్రవీణ్మృతిపై సమగ్ర విచారణ చేపటాటలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు పాల్గొన్నారు.



# కొర్రపాడు ,గ్రామాన్ని సందర్శించిన డిఎస్పి

ముద్దనూరు మేజర్ న్యూస్: జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు ముద్దనూరు మండలంలోని కొరపాడు గ్రామాన్ని సందర్శించారు. కొరపాడు గ్రామంలో ఉగాది పండుగ ఉత్సవాలు జరుగుతున్న కారణంగా, ఇక్కడికి విచ్చేసి స్థితిగతులను పరిశీలిం చారు. కార్యక్రమంలో ముద్దనూరు సీఐ దస్తగిరి, ముద్దనూరు ఎస్పై మైనుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# లింగారెడ్డి పల్లెలో బాలింతమ్మ తిరుణాల ఊరేగింపు

కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామంలో బాలింతమ్మ తిరుణాలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్ద ఓబుల్ రెడ్డి తెలిపారు. ఉగాది పండగ శుభ సందర్భంగా నేడు గ్రామంలో పురవీధుల గుండా, బాలింతమ్మ తల్లిని ఊరేగింపు చేశారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో రాష్ట్ర వార్డు గ్రహీత ఎస్. భజన పుల్లయ్య, లింగారెడ్డి పల్లె మురళీకృష్ణ కోలాట బృందంచే చక్కటి సాంస్కృతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# పండుగ రోజుగ్రామోత్సవంలో చెన్నకేశవుడు

## వెల్లాలలో అలరించిన పంచాంగ శ్రవణం

రాజుపాళెం, మేజర్ న్యూస్: పుణ్యక్షేత్రమైన వెల్లాలలోదేవిరీలతో శ్రీ చెన్నకేశవ స్వామి గ్రామోత్సవం భక్తుల గోవింద నామ స్మరణతో ముందుకు సాగింది ఆదివారం ఉగాది పండగను పురస్కరించుకొని పల్లకిలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ సంజీవరాయ స్వామి ఊరేగింపు నిర్వహించారు చత్రములు చేత పట్టుకుని పరివారం వెంట రాగ మేళ తాళాల మధ్య పల్లకిలో స్వామివారువెల్లాల గ్రామంలో ప్రజలకు దర్శనం ఇచ్చారు ప్రతి ఏటా ఉగాది పంచాంగ శ్రవణం స్వామివారి గ్రామోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది ధ్యాన మంది రంలో అర్చకులు భక్తులకు పంచాంగ శ్రవణం వినిపించారు శ్రీ విశ్వా వసు నామ సంవత్సర విశిష్టతను తెలియజేశారు ప్రతి తెలుగు సంవత్సరానికి ఓ ప్రత్యేకమైన విశిష్టత ఉంటుందని తెలిపారు తెలుగువారి తొలిపండగ ఉగాదిని ఈరోజు షడ్రుచుల పచ్చడి తినడం ఎంత ముఖ్యమో అలాగే పంచాంగ శ్రవణానికి ఎన్నో ప్రాముఖ్యతలు ఉంటాయని



తెలిపారు రాశి ఫలాలను వివరించారు ఈ గ్రామోత్సవ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి బీరం అశోకమహారాజా రెడ్డి ఆలయ సీనియర్అసిస్టెంట్ రామమోహన్ చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పాల్గొన్నారు

# డబ్బులు దొంగలించారని కేసు నమోదు

పోరుమామిళ్ల మేజర్ న్యూస్
పోరుమామిళ్ల పట్టణంలోని రెడ్డి నగర్ కు చెందిన సిద్దు పోలిరెడ్డి ఆదివారం నిత్యవసర సరుకుల కొరకు పట్టణంలోని శ్రీను జనరల్ స్టోర్ కి వచ్చి సరుకులు తీసుకుంటూ ఉండగా ఎవరో గుర్తు తెలియని దొంగలు తన జేబు నుంచి 2000 రూపాయలు దొంగలించారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై కొండా రెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ప్రజా చైతన్య యాత్రలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలి - సిపిఎం




అట్లూరు, మేజర్ న్యూస్: సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం అట్లూరు మండలంలో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చాంద్ బాషా అట్లూరు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి రమణయ్య లు పలు గ్రామాలను సందర్శించి స్థానిక సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అట్లూరు, ముత్తుకూరు, దేవ నగర్ మద్దూరు ,వరికుంట, కోనరాజు పల్లె, తంబలగొంది, ఎస్ వెంకటాపురం గ్రామాలలో స్మశాన వాటికలకు ప్రహరీ గోడలు లేవని గ్రామాల్లో రోడ్ల వెంబడి డ్రైనేజీ కాలువలు లేకపోవడం వల్ల మురికి నీరు మొత్తం రోడ్ల పై ప్రవహిస్తోందని ప్రజలకు వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని గ్రామాలలో రోడ్ల వెంబడి కంప చెట్లు పెరిగి రోడ్డు కనబడకుండా వాహనదారులకు ఇబ్బందినీ కలిగిస్తోందని పలు గ్రామాలలో బైకులు యాక్సిడెంట్లు అయిన సందర్భాలు కూడా ఉన్నాయని ప్రజలు సమస్యలతో వాపోయారనీ ప్రభుత్వం గృహాలకు స్మార్ట్ మీటర్లను విద్యుత్ అధికారుల ద్వారా బిగిస్తారని ఆందోళన చెందుతున్నారని స్మార్ట్ మీటర్లు వద్దని ఉన్న మీటర్లనే కొనసాగించాలని పేర్కొన్నారు గ్రామాల్లోని స్థానిక సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారులు పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రవిచంద్ర, స్టీఫెన్,భాస్కర్, యేసు,మహిళా నాయకురాలు స్వప్న, మార్తమ్మ, కుమారి, లలితమ్మ ,ధనమ్మ, సరోజనమ్మ తదితరులు పాల్గొన్నారు

# మాంసం ప్రియులను దోచుకొంటున్న కటిక వ్యాపారులు




వేంపల్లె, మేజర్ న్యూస్: ఉగాది, రంజాన్ పండుగలు ఒకే సారి రావడంతో మాంసం కొనుగోలు చేసే ప్రజల వద్ద నుండి కటీక వ్యాపారులు జోబులకు చిల్లు వేస్తున్నారు. పండుగలను దృష్టిలో పెట్టుకొని రూ 750 విక్రయాలు చేయాల్సిన మాంసాన్ని రూ 850లకు ధరను పెంచి విక్రయాలు చేస్తున్నారు. అందులో కూడ గొర్రెలు, మేకలను, అనారోగ్యం కలిగిన వాటిని కోసి విక్రయాలు చేస్తున్నారు. కాబట్టి పోలీసులు అధికారులు, పంచాయతీ, వెటర్నరీ అధికారులు మాంసం దుకాణాలపై దాడులు చేసి కల్తీ మాంసం విక్రయాలు చేయకుండా, అలాగే మాంసం ధరలు తగ్గించి మాంసం ప్రియుల జేబులకు చిల్లు పడకుండా చేయాలని పలువురు కోరుతున్నారు. అధికారులు దాడులు చేయక పోవడం వలనే కటిక వ్యాపారులు పండుగల పేరుతో ఇష్టారాజ్యంగా ధరలు పెంచి విక్రయాలు చేస్తున్నారు. ఆదివారం రాత్రినే గాంధీ రోడ్డు కటిక వ్యాపారులు మాంసాన్ని విక్రయాలు చేసి దోచే స్తున్నారు. పెంచిన ధరను తగ్గించేందుకు అధికారులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు

# రామ్‌కుమార్ శర్మకు ఉగాది పురస్కారం

## అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అందజేత

పులివెందుల మేజర్ న్యూస్ : ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం ప్రతి జిల్లాకు ముగ్గురు అర్చకులు, ఒక వేద పండితులకు ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ నుండి పురస్కారం అందించాలని నిర్ణయించడం అయినది. ఇందులో భాగంగా ఆదివారం కడప జిల్లా కలెక్టర్ సభా మండపంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, మరియు కలెక్టర్ ప్రజా ప్రతినిధుల సమక్షంలో బ్రహ్మశ్రీ సొత్తు సాంబమూర్తిచే పంచాంగ శ్రవణం నిర్వహించి అనంతరం ముగ్గురు అర్చకులకు, మరియు పులివెందులకు చెందిన వేద పండితులు, పురోహితులు, శ్రీ పంచాంగం రామ్ కుమార్ శర్మకు, పురస్కారం అందించారు. ఇందులో భాగంగా బ్రాహ్మణులకు వస్త్రాలు శాల్వా సంభావన పురస్కార పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వరదరాజుల రెడ్డి, పొట్ట సుధాకర్ యాదవ్, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్, మరియు దేవాదాయ శాఖ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, పాల్గొన్నారు. వీరికి పండితులు ఉగాది పచ్చడి అందించి ఆశీర్వదించారు.



# సనాతన సంస్కృతి సాంప్రదాయాలకు ఉగాది పండుగ

## ఆలయాలలో ఉగాది సంబరాలు ... ప్రత్యేక పూజలు, అలంకారాలు

సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం గ్రామంలో విశ్వవసు నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని ఆదివారం సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి శ్రీ లక్ష్మి వెంకటరమణ స్వామి శివాలయం శ్రీరామాలయం చౌడేశ్వరి ఆలయాల్లో సంస్కృతికి సాంప్రదాయాలకు ఉగాది పండుగ ప్రతీక గా నిలుస్తుందని భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆయా ఆల యాలలో ప్రధాన అర్చకుల చేత స్వామివారికి ఉదయాస్తమాన పంచామృత అభిషేకాలు శాస్త్రనామార్చిన



పంచాంగ శ్రవణం తదితర పూజా కార్యక్రమాల అనంతరం భగవంతుడు ప్రత్యేక దర్శనాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయాలలో భక్తులతో కిటకిట లాడాయి. అనంతరం అర్చకులు ఆలయాలలో భక్తులకు ఉగాది వేప పచ్చడి అందించారు. అనంతరం వేద పండితులు మాట్లాడుతూ ఈ ఏడాది కొత్త సంవత్సరంలో వర్షాలు విరివిగా పడి పాడి పంటలకు కొరత లేకుండా రైతులు, ప్రజలు సుబిక్షంగా ఉండాలని భక్తులకు ఆశీర్వచనాలు అందించారు ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు అండగా టిడిపి పార్టీ

## పార్టీ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ

రాజుపాళెం,మేజర్ న్యూస్: ప్రజల సంక్షేమం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తామని మండల టిడిపి పార్టీ నాయకులుబయపురెడ్డి సూర్య నరసింహారెడ్డి అన్నారు ఆదివారం చిన్న శెట్టి పల్లె గ్రామంలో టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేశారు ఈ గ్రామంలో సూర్య నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం నమోదు ప్రయోజనాలను వివరించారు సభ్యత్వం పొందినవారు ఏదైనా ప్రమాదంవలన మరణిస్తే 5 లక్షల బీమా పరిహారం అందించడం జరుగుతుందన్నారు ఈ సభ్యత్వ కార్డుల పంపిణీలో ముక్క మల్ల హరిచంద్ర రెడ్డి గోపిరెడ్డి భాస్కర్ రెడ్డి దూదేకుల సిద్దయ్య గౌరు వినోద్ కుమార్ రెడ్డి,ఎంసీ, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఫాదర్ మనోహర్ ఆధ్వర్యంలో శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ

కలసపాడు :మేజర్ న్యూస్ : కలసపాడు లోని పునీత యోహాను (ఆర్‌సీయం) చర్చి విచారణ గురువు ఫాదర్ కొత్తపల్లె మనోహర్ ఆధ్వర్యంలో ఆర్.సి.యం చర్చి నుండి వైయస్సార్ సర్కిల్ వద్దకు శాంతియుత కొవ్వొత్తులచే ర్యాలీ నిర్వహించారు.అదివారం నిర్వహించిన ఈకార్యక్రమంలో కలస పాడు చర్చ్ ఫాదర్ కొత్తపల్లి మనోహర్ మాట్లాడుతూ పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్, అనుమానస్పద మృతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబం సభ్యులకు, బంధుమిత్రులు క్రైస్తవుల ఓదార్పు కొరకు చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. , పాస్టర్ మృతి కి కారణాన్ని పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని పూర్తిగా దర్యాప్తు చేయాలని కోరారు. ఒకవేళ దాడి చేసి హత్య జరిగి వుంటే దోషులపై చర్యలు తీసుకొని క్రైస్తవులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలం దరూ అపోహాలు వీడి శాంతి యుత వాతావరణంలో సాగాలని



దేశ ప్రజలకు వెన్నెముకై ప్రజల క్షేమాభివృద్ధిలో ఆధ్యాత్మికతలో పెంచుతున్న దైవజనుని కోల్పోవడం బాధాకరమని భావోద్వేగాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విచారణ ఉపదేషులు కమిటీ నెంబర్లు విచారణ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక కడప

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు
## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ అశోక్‌కుమార్




కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ కడప జిల్లాలోని హిందూ, ముస్లిం సోదరులు కలిసిమెలిసి జీవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా జిల్లాను నిలిపారని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఉమేష్ చంద్ర స్మారక కల్యాణ మండపంలో ముస్లిం సోదరులకు, పోలీస్ శాఖలోని ముస్లిం పోలీస్ అధికారులు, సిబ్బందికి రంజాన్ మాసం పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై, ఇఫ్తార్ విందును స్వీకరించారు. అమీన్ పీర్ దర్గా ఇమామ్ ఇనాయతుల్లా ప్రార్థన చేయించి, అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇఫ్తార్ విందు మత సామరస్యాన్ని చాటిందని, ఈ విందులో నగరంలోని ముస్లిం సోదరులు, పోలీసు అధికారులు , సిబ్బంది పాల్గొన్నారన్నారు. తాను గతంలో కడప డిఎస్‌పిగా విధి నిర్వహణలో ఉన్నపుడు వినాయక చవితి, బక్రీద్, ఉగాది, రంజాన్ పండుగల సమయంలో హిందూ, ముస్లిం సోదరులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఉగాది సందర్భంగా తాను దేవుని కడప ఆలయానికి వెళ్ళినపుడు ముస్లిం సోదరులు పూజలు నిర్వహించడం, అమీన్ పీర్ దర్గా లో హిందూ సోదరులు దర్శించుకోవడం కడప జిల్లా మత సామరస్యత ఘనతకు నిదర్శనమన్నారు. జిల్లా అభివృద్ధికి సమష్టి కృషిలో ముస్లిం సోదరులు భాగస్వామ్యం కావాలని కోరారు. అదనపు ఎస్.పి (అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు గారు మాట్లాడుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో జీవించేలా దేవుడు చూడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి.రమణయ్య, నగరంలోని ముస్లిం ప్రముఖులు, వన్ టౌన్ సి.ఐ రామకృష్ణ, టూ టౌన్ సి.ఐ నాగార్జున, చిన్నచౌకు సిఐ ఓబులేసు, కమలాపురం సిఐ ఎస్.కె. రోషన్, ఎస్ఐలు వీరేష్, శ్రీశైల రెడ్డి, శివరాముడు, చిన్నచౌకు ఎస్.ఐ రాజరాజేశ్వర రెడ్డి, టూ టౌన్ ఎస్.ఐ ఎస్.కె.ఎం హుస్సేన్, రిమ్స్ ఎస్.ఐ జయరాముడు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, పోలీస్ సిబ్బంది, నగరంలోని ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్ మతసామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీక అని టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా వారు మాట్లాడుతూ ముందుగా ముస్లిం సోదరులకు సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవాలని, రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని దీక్ష చేస్తున్న వారందరూ విజయవంతంగా దీక్షను పూర్తి చేయాలన్నారు. అల్లా వారి కోర్కెలను నెరవేర్చాలని ప్రార్థించారు. ముస్లిం సోదరులకు, సోదరీ మణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# ముస్లిం సోదరులకు ఎంపి అవినాష్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు

పులివెందుల మేజర్ న్యూస్ ముస్లిం సోదరులకు కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ముస్లిం సోదరీమణులకు సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని ఆయన అన్నారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు, ప్రపంచ మాన వాళికి సకల శుభాలు కలగాలని ఆకాంక్షిం చారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని, మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే



గొప్ప పండుగ రంజాన్ పండుగ అని ఎంపీ అవినాష్ రెడ్డి తెలుపుతూ ప్రతి ఒక్కరికి రంజాన్ పండుగ శుభాకాం క్షలు తెలిపారు.